అంధకారం.. పట్టించుకోరేం?

అస్తవ్యస్తంగా వీధి దీపాల నిర్వహణ

- చీకటిమయంగా కాలనీలు
- పట్టించుకోని అధికారులు


డబుల్ బెడ్రూమ్ సముదాయాల వద్ద వెలగని వీధి దీపం


మన్సూరాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ వెనుకవైపు..

ఎల్‌బీనగర్/ మన్సూరాబాద్: ఎల్‌బీ నగర్ పరిధిలోని పలు కాలనీలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. చాలా ప్రాంతాల్లో పట్టపగలు వేలగడం.. రాత్రి ఆరిపోవడంతో చీకట్లో బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన దుస్థితి నెలకొందని ఆయా ప్రాంతాల వారు వాపోతున్నారు. వీధి దీపాల నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులతో మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా కాలనీల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో సాయంత్రమైతే బయటకు రాలేని దుస్థితి నెలకొందని వాపోతున్నారు. ముఖ్యంగా శివారు కాలనీల్లో పాముల బెడద ఉండడంతో రాత్రి సమయంలో బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. దీనికి తోడు ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

జోన్‌కు 90 వేల లైట్లు అవసరం..

ఎల్‌బీనగర్ జోనల్ పరిధిలోని ఐదు సర్కిళ్లకు సుమారుగా 90 వేల వీధి దీపాలు అవసరం ఉన్నట్లు అధికారులు లెక్కలు వేశారు. వెలగని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసేందుకు అధికారుల వద్ద మరో 5 శాతం వరకు మేంటినెన్స్ కింద స్టాక్ ఉండాలి. కానీ అధికారుల వద్ద ఒక్క లైటు కూడా లేని పరిస్థితి ఉందంటే వీధిదీపాల నిర్వహణ ఎలా ఉందో అర్థమవుతోంది. జోనల్ పరిధిలో ప్రతి స్తంభానికి ఎల్ఈడీ లైట్ బిగించారు. కాలనీలు, ప్రధాన కూడళ్లవద్ద హైమాస్ట్ లైట్లు ఉన్నాయి. వీటి నిర్వహణ ఈఈఎస్ఎల్ సంస్థ పర్యవేక్షణలో మరమ్మతులు, ఆన్ ఆఫ్ విధానం నడుస్తుంది.ప్రతి డివిజన్‌కు సుమారుగా 100 లైట్లు కావాలి. వీటి ఏర్పాటుకు టెండర్లు సైతం పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని సమాచారం. దీంతో కాలనీలో వీధి దీపాల ఏర్పాటు మరింత అలస్యమవుతోంది.

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో..

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లోనూ వీధి దీపాలు వెలగటం లేదు. మన్సూరాబాద్‌లోని ప్రభుత్వ హాస్పిటల్ వెనుకవైపు వీకర్ సెక్షన్‌కాలనీలో నాగోలు డివిజన్ పరిధి డబుల్ బెడ్రూమ్ సముదాయాల వద్ద, నాగోలు డివిజన్ పరిధి లక్ష్మీనగర్‌కాలనీ వీగార్డు లైన్‌లో వీధి దీపాలు వెలుగకపోవడంతో చిమ్మచీకట్లు అలుముకుంటున్నాయి. వెలగని వీధి దీపాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంతాల వారు కోరుతున్నారు.


నాగోలు డివిజన్ పరిధి లక్ష్మీనగర్‌కాలనీ వీ-గార్డు లైన్‌లో చీకటిమయం


నాగోలులోని సాయినగర్‌కాలనీలో ..

టెండర్ ప్రాసెస్‌లో ఉంది..

వీధి దీపాల ఏర్పాటుకు టెండర్లు పిలిచాం. టెండర్ ప్రక్రియ ముగిసిన వెంటనే కొత్తవి కొనుగోలు చేసి అవసరమున్న చోట ఏర్పాటు చేస్తాం. మా వద్ద ఒక్క స్ట్రీట్‌లైట్ కూడా స్టాక్ లేదు. అందుకే కాలనీలో వీధి దీపాలను బిగించలేకపోతున్నాం.

– పున్నా నాయక్, స్ట్రీట్‌లైట్ విభాగం ఇన్‌చార్జి ఎస్ఈ

డైట్, కాస్మాటిక్ ఛార్జీల పెంపుపై హర్షం

లింగోజిగూడ: తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల గురుకులాలకు డైట్, కాస్మాటిక్ ఛార్జీలు పెంచడం పట్ల శనివారం హయత్‌నగర్‌లోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ బాలిక క్యాంప్‌లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయలలిత మాట్లాడుతూ.. గత ఏడేళ్ల నుంచి డైట్ ఛార్జీల పెంచకపోవడంతో సరైన మెనూ పాటించడానికి చాలా ఇబ్బంది పడాల్సి వచ్చేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గురుకులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచడంతో విద్యార్థినిలకు నాణ్యమైన పోషక ఆహారం అందించేందుకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

చదువుతో పాటు క్రీడలు అవసరం



లక్డీకాపూల్: నేటి పోటీ ప్రపంచంలో చదువుతో పాటుగా మానసిక, శారీరక వికాసానికి దోహదం చేసే క్రీడలు ఎంతో అవసరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం ఎల్బీనగర్ చింతల్ కుంటలోని నారాయణ పాఠశాల వార్షిక క్రీడోత్సవాలను నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమాంబర్‌లు మాట్లాడుతూ విద్యార్థులను క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఈ క్రీడోత్సవాలు దోహదపడతాయన్నారు. విద్యార్థులతో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు చదువుతో సమానంగా జరిపించడం పిల్లలతో ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవి ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు విజయజ్యోతి, కె. రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు శారీరక ధృఢత్వానికి దోహదం

చంపాపేట: క్రీడలు శారీరక ధృఢత్వానికి దోహద పడుతాయని నారాయణ ఉన్నత పాఠశాలల ఆర్ అండ్ డీ డైరెక్టర్ శివరంజని అన్నారు. శనివారం చంపాపేట నారాయణ ఈ టెక్నో పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగుల గుర్తింపు, మ్యూజికల్ చైర్స్, పుష్ బాల్, రన్నింగ్ పోటీలలో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల ఏజీఎం హేమాంబ, ఆర్ఐ రవిప్రసాద్, ప్రిన్సిపల్ రోహిణీ, ఉపాధ్యాయులు శిరీషా, గీత, సౌజన్య, బిందు, మల్లేష్, హనుమంతు పాల్గొన్నారు.

కులగణనలో ఓబీసీని చేర్చడం అభినందనీయం

ఎల్‌బీనగర్: కులగణనలో ఓబీసీ గణనం చేర్చడం అభినందనీయమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న సామాజిక ఆర్థిక రాజకీయ కులగణన దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. నవంబర్ 31 వరకు కులగణను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ నుంచే యుద్ధం ప్రకటించడం అభినందనీయమన్నారు. తెలంగాణలో జరిగే కులగణన అన్ని రాష్ట్రాలకు ఓ కను విప్పు కావాలని పేర్కొన్నారు. ఈ నెల 5 లేదా 6వ తేదీలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

శివారు ప్రాంతాల అభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకం


సదర్ వేడుకలో పాల్గొన్న ఎంపీ ఈటల, మధుయాష్కీగౌడ్

నాగోలు: హైదరాబాద్ శివారు ప్రాంతాల అభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకమని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్, యాదవ్ సంఘం నాగోలు డివిజన్ అధ్యక్షుడు చింతల కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నాగోలు గ్రామంలో నిర్వహించిన సదర్ మహా సమ్మేళనంలో ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ.. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన దున్న పోతుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, బాలరాజు యాదవ్, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి పాల్గొన్నారు.

ఛావునీ రోడ్డులో..

చంచల్‌గూడ: దీపావళి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి చంచల్‌గూడ ఛావునీ రోడ్డులో ఉప్పరిగూడ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సదర్ వేడుకలు నిర్వహించారు. దున్నపోతులను ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. దున్నపోతుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్‌యాదవ్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొని మాట్లాడారు. ఈ వేడుకల్లో మాజీ కౌన్సిలర్లు సహదేవ్‌యాదవ్, వెంకటేష్‌యాదవ్, ప్రతినిధులు సంపత్, వినయ్‌కిషోర్‌యాదవ్, రాంపాల్‌యాదవ్, వీరేశ్‌యాదవ్, నర్సింహా, గోపి, ధనరాజ్, రాహుల్, ప్రమోద్, అనిల్, ప్రవీణ్, వంశీ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి, కుంటను కాపాడాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న తెలంగాణ నాయకులు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లోని ప్రభుత్వ భూమి, నీటి కుంటను కాపాడాలని తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు శ్యామ్ సుందర్‌గౌడ్, తెలంగాణ జన సమితి ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి కె.వి రంగారెడ్డి, నాయకులు మారోజు రామచారి, నారాయణరావులు శనివారం సరూర్‌నగర్ తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌నగర్‌లోని సర్వేనెంబర్ 9/1లో మొత్తం భూమి 150 ఎకరాలుగా ప్రస్తుత పహాణీలో చూపిస్తున్నారు. ఈ భూమి మొత్తం దాదాపు కబ్జాకు గురై కేవలం కొద్దిపాటి భూమి ఎన్టీఆర్‌నగర్ చింత చెట్ల వద్ద ఉందని తెలిపారు. ఈ భూమిలో ఇద్దరు వ్యక్తులు రేకుల షేడ్ ఏర్పాటు చేయడానికి పూనుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ భూమిలో గూగుల్ సెర్చ్ చేయగా అక్కడ నీటి కుంట, ఎన్టీఆర్‌నగర్ కుంట అనే పేరుతో చెరువు కనబడుతుందని ఉన్నతాధికారులు పూర్తి విచారణ జరిపి, ప్రభుత్వ భూమి, చెరువును కాపాడాలని కోరారు.

అయ్యప్పలకు నిత్యాన్నదానం ప్రారంభం


నిత్యాన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: మన్సూరాబాద్ సహారా రోడ్డులోని అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రసన్నప్రియ అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అయ్యప్ప స్వాములకు 55 రోజుల పాటు జరిగే నిత్యాన్నదాన కార్యక్రమాన్ని శనివారం ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గత 15 ఏళ్లుగా ప్రసన్న ప్రియ భక్త సమాజం ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు నిత్యాన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. డిసెంబర్ 26 వరకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్నప్రసాద వితరణకు శక్తి ధన రూపేనా విరాళాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి రూ.60 వేలు విరాళాన్ని అందజేశారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు రాజిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, చలపతి రెడ్డి, జగదష్ రెడ్డి పాల్గొన్నారు.

చిన్నారుల సందడి



నాగోలులోని రాక్‌వుడ్స్ స్కూల్‌లో శనివారం 'హాలోవీన్' సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వేషధారణలతో సందడి చేశారు.

– సాక్షి, సిటీబ్యూరో

ఏరియా ఆస్పత్రిలో ఉద్యోగుల సేవలు ఎనలేనివి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట: ఏరియా ఆసుపత్రిలో ఉద్యోగులు అందిస్తున్న సేవలు ఎనలేనివని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కరుణాకర్ రావు పదవీ విరమణ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. వయస్సుకు రిటైర్మెంట్ ఉంటుందని, ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉన్నంత వరకు పనికి రిటైర్మెంట్ ఉండదన్నారు. కరుణాకర్ శేష జీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం కరుణాకర్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌బాగ్ కార్పొరేటర్ సయ్యద్ మినాజుద్దీన్, సూపరింటెండెంట్ డాక్టర్ త్రిలోక్ శ్యామ్, ఆర్ఎంఓ సురేష్, డాక్టర్ లింగంగౌడ్, మల్లికార్జునప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

- ఏరియా ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన డెవలప్‌మెంట్ కమిటీ మీటింగ్‌లో ఎమ్మెల్యే పాల్గొని ఆసుపత్రి అభివృద్ధిపె చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

వనస్థలిపురం: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని శారదానగర్‌లో నిర్మాణంలో ఉన్న భూగర్భ డ్రైనేజీ పనులను శనివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్పొరేటర్ వెంట జలమండలి మేనేజర్ వాహిని, సూపర్‌వైజర్ బాలునాయక్, కాలనీవాసులు నర్సింహారావు, యాదగిరి, నాయకులు మహేష్ ఉన్నారు.

కిటికీ తొలగించి చోరీ

హస్తినాపురం: ఇంటి కిటికీ తొలగించి నగలు, నగదు ఎత్తుకెళ్లిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. డీఐ రాజేశ్ వివరాల ప్రకారం.. బ్యాంక్‌కాలనీ, గాయత్రినగర్‌కాలనీకి చెందిన ప్రవీణ్ రెడ్డి శుక్రవారం ఉదయం ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి కరీంనగర్‌కు వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి కిటికీలు తొలగించి లోపలికి ప్రవేశించి దొంగతనానికి పాల్పడడంతో గమనించిన స్థానికులు ప్రవీణ్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు. ఇంటికొచ్చి చూడగా బీరువాలో ఉన్న నగదు, నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ధ్యానాంజనేయ ఆలయ ఉద్యోగి తొలగింపు

చంపాపేట: విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అక్రమార్జనకు పాల్పడితే సహించేది లేదని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ ఈఓ లావణ్య హెచ్చరించారు. శనివారం ఆలయ ప్రసాదాల కౌంటర్ నుంచి ఓ ఉద్యోగి క్యారీ బ్యాగుల్లో ప్రసాదాలను గుట్టు చప్పుడు కాకుండా తరలించ డాన్ని గ్రహించిన ఈఓ లావణ్య ఆయనను వెంటనే విధులను నుంచి తొలగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..ఆలయంలో విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగి, అర్చకులు భక్తులకు మేలైన సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు.

పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలి

మలక్‌పేట: పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలని మలక్‌పేట ట్రాఫిక్ ఎస్సై రాము అన్నారు. దిల్‌సుఖ్‌నగర్ గడ్డిఅన్నారం నారాయణ (ఈడీఎస్ఐ) స్కూల్లో శనివారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలతో విద్యార్థుల్లో చురుకుదనం పెరుగుతోందని, వారి ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే మరింతగా రాణిస్తారన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఎస్ హెడ్ రవితేజ, ఏజీఎం హేమాంబర్, ఆర్ఐ రవిప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాధిక, ఏడీ శ్రీకాంత్, ఏఓ అశోక్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

హస్తినాపురం: ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. శనివారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో పర్యటించారు. ద్వారకా తిరుమలకాలనీలోని సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్ సమగ్ర అభివృద్ధికి నిరంతరం పాటు పడుతానన్నారు. కార్పొరేటర్ వెంట గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

కళ్లలో కారం చల్లి.. బంగారు గొలుసు లాక్కెళ్లి..

లింగోజిగూడ: కల్లు అమ్ముతున్న వ్యక్తి మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లిన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దఅంబర్‌పేట నుంచి కోహెడకు వెళ్లే దారిలో రోడ్డు పక్కన తాటి చెట్టు భిక్షపతి (74) కల్లు అమ్ముతుంటాడు. శనివారం మధ్యాహ్నం కల్లు అమ్ముతుండగా ఓ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి భిక్షపతి ముఖంపై కారం పొడి చల్లి అతని మెడలో ఉన్న తులంన్నర బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు

పోస్టర్ ఆవిష్కరణ

ఎల్‌బీనగర్: సాగర్ హౌసింగ్‌కాంప్లెక్స్ రేణుకా రాజేశ్వరి శక్తిపీఠం జగన్మాత సేవలో నవీన్‌శర్మ నేతృత్వంలో అల్మాగూడలో ఆర్కా ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్తీక కోటి దీపోత్సవం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆవిష్కరించారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఎల్‌బీనగర్: క్రీడలతో మానసికోల్లాసం పెంపొందడంతో పాటు ఐక్యత, సహకార భావాన్ని అలవరుస్తుందని నారాయణ స్కూల్ జీఎం గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డినగర్‌కాలనీలోని నారాయణ సీబీఎస్‌సీ కాన్సెప్ట్ స్కూల్లో నిర్వహించిన క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం, సృజనాత్మకతను పెంపొందించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పోటీలలో పాల్గొని ప్రతిభ కనబర్చిన వారికి బాలల దినోత్సవం రోజు బహుమతులను అందజేస్తామని వెల్లడించారు. ఏజీఎం రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ అనుసింగ్, అకడమిక్ డీన్ స్వప్న, వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణవల్లి పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ సేవలు ఎంతో అవసరం


సీనియర్ సిటిజన్స్‌ను సన్మానిస్తున్న దృశ్యం

దిల్‌సుఖ్‌నగర్: సీనియర్ సిటిజన్స్ సేవలు సమాజానికి ఎంతో అవసరమని ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్ రామచంద్ర రావు అన్నారు. ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీ సీనియర్ సిటిజన్ భవనంలో శనివారం గౌవర అధ్యక్షుడు అంజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో సీనియర్ సిటిజన్స్ రావాల్సిన బెనిఫిట్స్‌పై చర్చించారు. ఈ మాసంలో జన్మించిన వయో వృద్ధులైన అంజన్ రావు, రవికుమార్, శంకర్, ఉదయ్ శంకర్‌రెడ్డిను వేదహిత ఫౌండేషన్ తరుపున సన్మానించారు.